1

నవతెలంగాణ

నిజామాబాద్-కామారెడ్డి

మంగళవారం | ఆగస్టు 20, 2024 | www.navatelangana.com

ఆరో రోజు జూనియర్ డాక్టర్ల నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎంపిక చేసిన వార్డులు, శస్త్ర చికిత్సలను, జూనియర్ డాక్టర్లు బహిష్కరిస్తూ సోమవారం ఆరో రోజు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఆర్‌కే కార్ మెడికల్ కాలేజీ బాధిత మహిళకు న్యాయం డిమాండ్ చేశారు. సిబిఐ విచారణ, సుప్రీం కోర్ట్ నుంచి ఫాస్ట్ ట్రాక్ న్యాయం కోసం నిరసన తెలుపుతున్నామన్నారు. కేంద్ర రక్షణ చట్టం అత్యవసరలను అమలు చేయాలని, తెలంగాణలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులలో డ్యూటీ డాక్టర్లకు సరైన డ్యూటీ రూమ్‌లు, వాష్‌రూమ్‌లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్డినెన్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో అవసరమైన ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులలో ఎస్‌పిఎఫ్ బలగం భద్రతా సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మహిళా ఆరోగ్య సంరక్షణ కార్యకర్తల కోసం మహిళా భద్రతా విభాగాన్ని సృష్టించడం ఈ విభాగం రెగ్యులర్ ఆడిట్‌లో ఉంచుతూ రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జూడలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సీసాలను తొలగించారు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



మండల కేంద్రంలోని జాతీయ రహదారి 161 మండల కేంద్రంలో ఉన్న సర్వీస్ రోడ్డులో మందు సీసాలు దర్శనమిస్తుండటంతో 'బహిరంగ ప్రదేశాల్లో.. బడుల్లోనూ తాగేస్తున్నారు..' అనే శీర్షికన మందుబాబులకు అడ్డగా మారిన సర్వీస్ రోడ్లపై నవతెలంగాణలో సోమవారం కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన జాతీయరహదారి 161 ప్రమాదాల నియంత్రణ అధికారి సౌర ప్రతాప్ వెంటనే జాతీయ ప్రధాన రహదారి పక్కన పగిలిపోయి, ఖాళీగా ఉన్న మద్యం సీసాలను వెంటనే తొలగించారు. రోడ్డు పక్కన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాత్రి సమయంలో పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పెట్రోలింగ్ చేస్తామని, రోడ్డు పక్కన కానీ బహిరంగ ప్రదేశాలలో గాని మద్యం సేవించకుండా అరికడతామని వివరించారు. ఎవరైనా నిబంధనలను కాదని అక్రమంగా రోడ్డు పక్కన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బస్సుల కోసం పడిగాపులు

- పండుగపూట మహిళలకు ఇబ్బందులు
- సరైన సమయానికి బస్సులు లేక ఆటోలను ఆశ్రయించిన ప్రయాణికులు

ఉమ్మడి జిల్లాలోని పలు మండల కేంద్రాల్లో బస్సుల కోసం ప్రయాణికులకు తిప్పలు తప్పలేదు. రాఖీ పండుగ సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. అందులో భాగంగా బస్టాండ్‌లలో ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. సరైన సమయానికి బస్సులు లేకపోవడంతో వివిధ ప్రాంతాలకు రాఖీ కట్టేందుకు వెళ్లే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బస్టాండ్‌లలో గంటలకొద్దీ వేచిఉన్నారు. కొందరు ఆటోలను ఆశ్రయించారు. -నవతెలంగాణ, విలేకరుల బృందం



బోధన్ : బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ..



సదాశివనగర్ : పద్మాజివాడి చౌరస్తాలో బస్సుల కోసం ఎదురుచూపు



డిచ్‌పల్లి : ఇందల్‌వాయి బస్టాండ్‌లో బస్సులు సమయానికి లేక ఇబ్బందులు



కామారెడ్డి : బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ



లింగంపేట్ : బస్సుల కోసం మహిళల పడిగాపులు



పెద్దకొడప్‌గల్ : సమయానికి బస్సులు లేక ఆటోల వద్ద వేచి ఉన్న ప్రయాణికులు

నగరంలో కుండపోత వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- రైల్వేకమాన్ వద్ద వరదనీటిలో చిక్కుకున్న బస్సు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలో సోమవారం మధ్యాహ్నం కుండపోత వర్షం కురిసింది. సుమారు గంటకు పైగా ఏకధాటిగా జోరువాన పడింది. వర్షం కారణంగా మురికి కాల్వలు పొంగిపొర్లాయి. రోడ్లపై నీరు నిలిచింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురియడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోవైపు నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నగరంలోని లోతట్టు ప్రాంతాలైన కంఠేశ్వర్, చంద్రశేఖర్ కాలనీ, డి3 కెనాల్ కట్ట ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. అర్సపల్లి, నాగారం, బోర్గం తదితర ప్రాంతాలలో రోడ్లమీదకు నీరు చేరింది. ఎన్టీఆర్ చౌరస్తా, బస్టాండ్, రైల్వే స్టేషన్, గాంధీ చౌక్, ఆర్‌ఆర్ చౌరస్తా, వర్ని చౌరస్తా, ఆటోనగర్, అర్సపల్లి చౌరస్తా తదితర ప్రాంతాలలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

నీటిలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు..

కంఠేశ్వర్ రైల్వే కమాన్ కింద నుంచి వెళ్లే మార్గంలో వంతెన కింద భారీగా వరద నీరు వచ్చిచేరింది. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్టీసీ బస్సుతో పాటు పలు వాహనాలు వరద నీటిలో ఇరుక్కుపోయాయి. రైల్వేకమాన్ వద్ద ఏడు అడుగుల మేరకు వరద నీరు వచ్చిచేరింది. దీంతో ఓ ఆర్టీసీ బస్సు వరద నీటిలో చిక్కుకుపోయింది. బస్సులో ఉన్న ప్రయాణికులను అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు, స్థానికులు సురక్షితంగా బయటకు తెచ్చారు.

స్పందించిన నగరపాలక సంస్థ..

నిజామాబాద్ నగరపాలక సంస్థ పరిధిలో ఆకస్మాత్తుగా భారీ వర్షం కురవడంతో రైల్వే కమాన్ వద్ద భారీగా నిలిచిన నీరు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. ఈ నేపథ్యంలో నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్ వెంటనే స్పందించి స్పెషల్ మాన్సూన్ టీమ్‌తో తరలివచ్చి, వరద నీరు తొలగించడానికి సత్వర చర్యలు తీసుకున్నారు. అలాగే నగరంలో పూర్తిగా వరద నీరు తొలగింపు చర్యలు చేపట్టారు. వాహనాల రాకపోకల పునరుద్ధరణ జరిగేలా చర్యలు తీసుకున్నారు. పోలీసులు, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు మున్సిపల్ అధికారులకు సిబ్బందికి సహకరించారు.

నేడు నగరపాలక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..

రాష్ట్రంలో నేడు భారీ వర్షాల సూచన ఉన్నందున నిజామాబాద్ నగరపాలక సంస్థ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరంద్ సూచించారు. ఈ మేరకు సోమవారం మంగళవారం భారీ వర్షాలున్నాయని సూచన మేరకు మున్సిపల్ అధికారులు అప్రమత్తగా ఉండాలని ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ లోతట్టు ప్రాంతాలకు వరద నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని, ఒకవేళ లోతట్టు ప్రాంతాలలో వరద నీరు చేరితే తొలగించుటకు సత్వర చర్యలు సిబ్బంది తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అత్యంత అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకుండా ఉండాలని రోడ్డుమీదికి వచ్చి ఇబ్బందుల పాలుకావొద్దని తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



రైల్వేస్టేషన్ ఎదురుగా గల రోడ్డులో వర్షపు నీరు



నీటి తొలగింపు చర్యలు చేపట్టిన అధికారులు



నిజామాబాద్ నగరంలో కుండపోత వర్షం

గతం కంటే లోతు.. నీరు వెళ్లే మార్గం లేకే..

- రైల్వేకమాన్ వద్ద నిలిచిన నీరు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలోని ఎల్లమ్మగుట్ట ప్రాంతానికి చెందిన విజయ థియేటర్ వద్ద (రైల్వే ట్రాక్ నుంచి కింద భాగంలో వెళ్లడానికి ఏర్పాటు చేసిన బ్రిడ్జి వద్ద) నగర ప్రజలకు వాహనాదారుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడతాయన్న ఆలోచనతోనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ఆ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు కోట్ల రూపాయలను వెచ్చించారు. నిర్మాణ సమయంలో కొన్ని పొరపాట్లు చేయడంతో ప్రస్తుతం వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గతంలో ఉన్న బ్రిడ్జి వద్దనే చిన్నపాటి వర్షం పడినా.. నీరు నిలిచి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారేది. ప్రస్తుతం నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని మాత్రం గతంలో ఉన్న బ్రిడ్జి కంటే మరి ఎక్కువ లోతులో నిర్మించడంతో వర్షం పడిన సమయంలో నీరు ఆగకుండా వెళ్ళిపోవటానికి మాత్రం సరైన మార్గం ఏర్పాటు చేయకపోవడంతోనే నీరు నిలుస్తుందని తెలుస్తోంది. అందులో భాగంగానే సోమవారం కురిసిన వర్షానికి నీరు భారీగా చేరి ఓ ఆర్టీసీ బస్సు సగానికిపైగా మునిగిపోయేంతగా నీరుచేరింది. సమీప ప్రాంతాలైన పాముల బస్తి, ఎల్లమ్మ గుట్ట సోనీ ఫంక్షన్ హాల్ వైపు వెళ్లే డ్రైనేజీలు సరిగా లేకపోవడంతోనే ఆ నీరు నిలిచినట్టు స్థానికులు చెబుతున్నారు.



వరద నీటిలో చిక్కుకున్న బస్సు

కూల్చిన ఇండ్లను పరిశీలించిన
సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కూల్చిన పేదల ఇండ్లను సీపీఐ(ఎం) నాయకులు సోమవారం పరిశీలించారు. నాగారంలోని భారతినగర్ కాలనీ చెరువు శిఖం భూమిలో ఇండ్లు నిర్మించుకున్నారని కారణంతో ఇటీవల కూల్చివేసిన పేదల ఇండ్లను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, నాయకులు పరిశీలించి పేదలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికార పార్టీలో ఉన్న మేయర్ భర్త చంద్రశేఖర్, ముఖ్యమైన నాయకుల అండతో నగరంలోని వివిధ శివారు కాలనీలో ప్రభుత్వ భూములను అక్రమంగా పట్టాలు చేసి పేదల అవసరాలను ఆసరా చేసుకొని వారి అమాయకత్వంతో లక్షల రూపాయలను దండుకొని నకిలీ పట్టాలను వారికి అంటగట్టి కోట్లాది రూపాయలు అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారని తెలిపారు. అటువంటి అక్రమార్కులపైన అధికారులు, ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకుండా పేదల నివాసాలను కూల్చడంతో ఉన్న గూడు పోయి రోడ్డుమీదికి వారి జీవితాలను నెట్టివేయడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని నగరంలో ఉన్న అక్రమ పట్టాలను తీసి వాటి నుంచి లబ్ధిపొందిన దళారులను, నాయకులను కఠినంగా శిక్షించి అర్హులైన పేదలందరికీ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర నాయకులు సుజాత, కటారి రాములు, నరసయ్య, కృష్ణ, కాలనీవాసులు హనుమాన్లు, స్వామిగౌడ్, మునావర్, తదితరులు పాల్గొన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న సిపిఐ(ఎం) నాయకులు

రుణమాఫీ కాకపోవడం పట్ల ఆగ్రహం

- పలుచోట్ల రైతుల నిరసనలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

రుణమాఫీ కాకపోవడం పట్ల పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పలు బ్యాంకుల వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. అలాగే రహదారులపై రాస్తారోకో చేపట్టారు.

మాక్లూర్ : ఆలూర్ మండలంలోని గుత్ప గ్రామంలో గల దక్కన్ గ్రామీణ బ్యాంకు ముందు రైతులు తమకు రుణమాఫీ రాలేదని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు, మండల కార్యదర్శి కొండ గంగాధర్ మాట్లాడుతూ.. ఏకకాలంలో రూ.రెండు లక్షల పంట రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం మూడు దశల పేరుతో రైతులకు ఎగనామం పెట్టే కార్యక్రమంలో ఉందన్నారు. ఇప్పటి వరకు రూ.లక్ష యాభై వేల వరకే రుణమాఫీ వచ్చిందని తెలిపారు. దక్కన్ గ్రామీణ బ్యాంకులో మొత్తం 1200 మంది రైతులు రుణం పొందారని అందులో 500 మంది రైతులకు మాత్రమే పంట రుణం వచ్చిందని, మిగతా 700 మందికి నిరాశే మిగిందన్నారు. వెంటనే సర్వే నిర్వహించి అర్హులైన రైతులకు ఏకకాలంలో రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ప్రభాకర్, బిజెపి మండల కార్యదర్శి శ్రీకాంత్, బాగా గంగాధర్, సురేష్, ప్రేమ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

నందిపేట్ : రుణమాఫీకానీ రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. మండలంలోని వెల్మల్ గ్రామ రైతులు చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అన్ని అర్హతలున్నా.. రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రైతన్నలందరికీ రుణమాఫీ చేయాలంటూ డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు, పోలీసులు నచ్చజెప్పడంతో ధర్నాను విరమించారు.

దేగాం గ్రామంలో గ్రామీణ బ్యాంకు ముందు ధర్నా..

ఆర్మూర్ : రుణమాఫీ చేయాలంటూ రైతులు ఆందోళన చేశారు. ఆలూర్ మండలంలోని దేగాం గ్రామంలో రైతుల ఆధ్వర్యంలో దేగాం దక్కన్ గ్రామీణ బ్యాంకు ముందర ధర్నా నిర్వహించారు. గతంలో పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 9 వరకు రుణాలు తీసుకోండి ప్రతి రైతు తీసుకున్న రుణమాఫీ చేస్తానని ప్రకటించాడని, కానీ ఇప్పుడు తీరా రైతులకు అనేక ఇబ్బందుల గురి చేస్తూ అనేక ఆంక్షలు విధిస్తూ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేకపోయారని తెలిపారు. వెంటనే రైతులు తీసుకున్న రుణమాఫీ చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి యాదగిరి, మాజీ సర్పంచ్ గడ్డం గంగారెడ్డి, సిహెచ్ రాజేశ్వర్, ఆలూర్ సొసైటీ వైస్ చైర్మన్, యువ నాయకులు మచ్చర్ల మహిపాల్, దుమాల రమేష్, ఆలూర్ మండల బిజెపి ఉపాధ్యక్షులు దుర్గం ప్రణీత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండలంలోని మంగల్‌పాడ్ కెనరా బ్యాంకు వద్ద రైతులు నిరసన చేపట్టారు. 150మంది రైతుల రుణమాఫీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకొవాలని కోరారు. దీంతో ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి అక్కడికి చేరుకుని రైతులను శాంతింపజేశారు. కారక్రమంలో రాజేందర్, బండ లింగారెడ్డి రైతులు పాల్గొన్నారు.



మాక్లూర్: బ్యాంకు అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు



ఆర్మూర్: ధర్నా చేస్తున్న రైతులు



నందిపేట్ : రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న రైతులు



ఎడపల్లి: బ్యాంకు ఎదుట మాట్లాడుతున్న రైతులు

మరుగుదొడ్ల బిల్లులు కాజేసిండ్రు

- పదవీకాలంలో దేవక్కపేట్ సర్పంచ్, ఉపసర్పంచ్ అక్రమాలు
- ఆలస్యంగా వెలుగులోకి..
- విచారణ చేపట్టిన ఎంపీవో

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని దేవక్కపేట్ గ్రామంలో సర్పంచ్ అనిల్, ఉపసర్పంచ్ జే.సునీత తమ పదవీ కాలంలో గ్రామపంచాయతీ మరుగుదొడ్ల నిధులను బ్యాంకు నుంచి రూ.1.60 వేలు చెక్కు ద్వారా డ్రా చేసి సొంత ఖర్చులకు వాడుకొని అవినీతికి పాల్పడ్డారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామపంచాయతీ పరిధిలో 13 మంది మరుగుదొడ్లను పలువురు లబ్దిదారులు నిర్మించుకున్నారు. అయితే నిర్మించుకున్న లబ్దిదారులు బిల్లులు విషయమై పదవిలో ఉన్న సర్పంచ్ అనిల్, ఉపసర్పంచ్ జే.సునీత అడిగారు. 'ఇంకా బిల్లులు రాలేదు.' అని సమాధానం ఇచ్చారు. కానీ వారి పదవీకాలం ముగిసే ఒక్క రోజు ముందే బిల్లులు డ్రా చేసుకుని మరుగుదొడ్ల నిధులను వాడుకున్నారు. అనంతరం బిల్లులు ఇంకా రాలేదని నమ్మబలికారు. బాధితులు ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలును కలిసి ఎంపీడీవో సంతోష్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో ఎంపీడీవో ఆదేశానుసారం సోమవారం ఎంపీఓ సయ్యద్ జావిద్ దేవక్కపేట్ గ్రామానికి వచ్చి మాజీ సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్‌ను కలిసి విచారణ చేపట్టారు. 'బాధితులకు రెండు మూడురోజుల్లో డబ్బులు ఇచ్చేయాలి. లేదంటే అవినీతి చేసిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తాం' అని ఎంపీవో మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్‌ను హెచ్చరించారు.



మాట్లాడుతున్న బాధితులు, నాయకులు

రెంజల్ ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన హెచ్.శ్రీనివాస్


బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాస్

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం ఇన్చార్జి ఎంపీడీవోగా సూపరింటెండెంట్ హెచ్.శ్రీనివాస్ సోమవారం బాధ్యతలను చేపట్టారు. రెంజల్ ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, రిస్క్ బేసిడ్ ఇంటర్నల్ ఆడిట్ అదిలాబాద్ జిల్లాకు వెళ్లగా ఆయన స్థానంలో ఇంచార్జ్ ఎంపీడిఓగా హెచ్.శ్రీనివాస్ బాధ్యతలను తీసుకున్నారు. సోషల్ ఆడిట్ సుమారు పది రోజుల పాటు కొనసాగుతూ ఉండడంతో ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు.

నీటితో నిండిన పాఠశాల ఆవరణ

- అవస్థలు ఎదుర్కొంటున్న విద్యార్థులు


పాఠశాల ఆవరణలో నిలువ ఉన్న నీరు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణ మొత్తం నీరు నిండిపోవడంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు నానా అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రతి ఏటా వర్షాకాలంలో ఈ సమస్య ఏర్పడుతుందని విద్యార్థులు అంటున్నారు. ఆవరణ మొత్తం జలమయం కావడంతో విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. గతంలో మాజీ ఎంపీ కవిత ఈ గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ, ఆవరణ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మొరం పనులు చేపట్టి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పద్మశాలి సంఘం భవనంలో నూలు పూర్ణిమ వేడుకలు


నూలు పూర్ణిమ వేడుకలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ ఓం శ్రీ మొదటి పద్మశాలి సంఘం భవనంలో సోమవారం నూలు పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూలు పూర్ణిమను పురస్కరించుకుని నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో పద్మశాలి కుల దైవమైన మార్కండేయ మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సంఘ సభ్యులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం సంఘ సభ్యులు నూలు పూర్ణిమ (జంధ్యాల పూర్ణిమ) సందర్భంగా సంఘ సభ్యులు అందరూ గాయత్రి మంత్ర జపం చేసి జంధ్యం స్వీకరించారు. సభ్యులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకున్నారు. కార్యక్రమంలో ఓం శ్రీ మొదటి పద్మశాలి సంఘం అధ్యక్షులు జిందం హరికుమార్, ఉపాధ్యక్షులు దేవరశెట్టి తిరుపతి, కార్యవర్గ సభ్యులు జిందం రమేష్, అంగరి రమేష్, జిల్లా పద్మశాలి యువజన సంఘం కార్యదర్శి యెనుగందుల శశిధర్, మండల కార్యవర్గ సభ్యులు నాగుల ప్రసాద్, జిందం శ్రీనివాస్, సంఘం సీనియర్ సభ్యులు యెనుగందుల జనార్ధన్, జిందం మల్లేష్, దైవశెట్టి అంజయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాల ఎన్నిక


ఎన్నికైన పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగాపూర్, కోనాపూర్ గ్రామాల్లో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాలను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాఖీ పూర్ణిమను పురస్కరించుకొని సంఘం భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. కోనాపూర్ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా చిలువేరి సత్య నారాయణ, దైవశెట్టిగా చిలివేరి గణేష్ ఎన్నికయ్యారు. నాగాపూర్ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా అంబల్ల అరవింద్, ఉపాధ్యక్షులుగా చౌట్‌పల్లి విట్టల్, కార్యదర్శిగా బొడ్డు రవిచంద్, దైవశెట్టిగా చిలుక దిలీప్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సంఘ కార్యవర్గ సభ్యులకు సహచర సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పూర్ణిమ పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల్లోని పద్మశాలి సంఘ భవనాల్లో పద్మశాలి కుల దైవం మార్కండేయుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సంఘం సభ్యులందరూ జంధ్యాలను స్వీకరించారు.

ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని


సమావేశంలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా ఉపాధ్యక్షులు రాములు డిమాండ్ చేశారు. సోమవారం సాలూరా మండలంలోని మందర్న గ్రామంలో గ్రామ అధ్యక్షులు మేత్రి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో వికలాంగులకు నిధుల్ని పెంచకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీప్రకారం కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.3000, రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.6000 పెన్షన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఇండ్లు కట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఐదులక్షల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 6 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ప్రతి వికలాంగుడికి నెలకు 35 కిలోల అంత్యోదయ కార్డు ద్వారా బియ్యాన్ని పంపిణీ చేయాలని, బస్‌పాసులు ఇవ్వాలని, ఉద్యోగాలలో ఐదుశాతం రిజర్వేషన్ కల్పించాలని, ప్రభుత్వ పథకాలలో ప్రతి వికలాంగులకు ఐదుశాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏశాల గంగాధర్, మండల నాయకులు రామ్‌పటేల్, ముంజం సాయిలు, ఎల్లయ్య, సింగాడి లక్ష్మణ్, లక్ష్మి, గంగాధర్, మహేష్, మహేందర్, పోశెట్టి, శంకర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్‌లైఫ్ ఇన్సూరెన్స్ మూడు బీమా చెక్కుల అందజేత

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని మారంపల్లి గ్రామానికి చెందిన ఆరే సైదయ్య, ఉమ్మెడ గ్రామానికి చెందిన ఆరేపల్లి చిన్నయ్య, నందిపేట్ గ్రామానికి చెందిన గాండ్ల అంజయ్యకు శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో పలు చెక్కులు వారి వారి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. పాలసీదారులు ఇటీవల ప్రమాదవశాత్తు, ఆరోగ్య కారణాలవల్ల మరణించగా వారి కుటుంబ సభ్యులకు కంపెనీ ఈడి శ్రీనివాసరెడ్డి, ఎస్సైలు హరిబాబు, రాహుల్ చేతుల మీదుగా రూ.4,00,000, రూ.5,80,000, రూ.5,75,000 చెక్కులను అందజేశారు. ఎస్సై హరిబాబు మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి ఇన్సూరెన్స్‌ను తీసుకోవాలని, తద్వారా వారి కుటుంబానికి ఒక భరోసాగా ఉంటుందని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే చెక్కులు అందించిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి వ్యక్తి వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్‌ను ధరించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాది, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నాగ సురేష్, నందిపేట్ మండల యువజన నాయకుడు గాండ్ల సంతోష్, నందిపేట్ ఎంపిటిసిలు రాజు, మురళి, ఏజీఎం సతీష్ కుమార్, డిఎం నాగేష్, మేనేజర్లు ప్రవీణ్ గౌడ్, అనిల్ గౌడ్, శ్రీరామ్ ఎంప్లాయిస్ హరికృష్ణ, మైపాల్, నాగ నరేష్, సంజీవ్, రవి, సుధాకర్, రాజు, మోహన్, అనిల్, కంపెనీ డిఓలు సుభాష్‌గౌడ్, మోహన్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

'గీతన్నల చైతన్య యాత్ర' జయప్రదం

- సహకరించిన వారందరికీ ధన్యవాదాలు
- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారులు పెద్ది వెంకట్‌రాములు



మాట్లాడుతున్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారులు పెద్ది వెంకట్‌రాములు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అమరులయాదిలో గౌడ గీతన్నల చైతన్య యాత్రను జయప్రదం చేసి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారులు పెద్ది వెంకట్‌రాములు తెలిపారు. సోమవారం నగరంలోని నాందేవ్‌వాడలో గల జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది వెంకట్రాములు మాట్లాడారు. ఈనెల 2వ తేదీ నుంచి సర్వాయి పాపన్న 374వ జయంతి 18 తేదీ వరకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా అమరుల యాదిలో గౌడ గీతన్నల చైతన్య యాత్ర నిర్వహించామని, అందులో భాగంగా నిజామాబాద్ జిల్లాలో కూడా 16వ తారీఖున బోధన్‌లో సభ ప్రారంభించి రుద్రూర్, చందూర్, మోస్రా, కొత్తపేట, నిజామాబాద్, నందిపేట్, లక్కోర, భీంగల్, మెండోరా తదితర మండలాలలో గీతన్నలను చైతన్య పరుస్తూ సర్వాయి పాపన్న చరిత్రను వివరిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించామని వివరించారు. గీత వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అమరులను స్ఫూర్తిగా తీసుకొని సర్వాయి పాపన్న పోరాట దక్షితని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో పోరాటమే మార్గం అంటూ తెలియజేస్తూ చైతన్యపరిచి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌడ గీత కార్మిక సోదరులందరకీ, అలాగే యాత్ర జయప్రదానికి సహకరించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో జరిగే సమస్యల పోరాటాలకు గౌడ గీతాలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు శేపూరు సాయగౌడ్, జిల్లా కమిటీ సభ్యులు కోయెడి నరసింహులు గౌడ్, శ్రీరామ్ గౌడ్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వాగ్దానాల అమలు కోసం చలో హైదరాబాద్

- జయప్రదం చేయండి
- సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వ హామీల అమలు కోసం 22వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం హామీల అమలు కోసం ఈ నెల 22వ తేదీన సి.పి.ఐ(ఎం-ఎల్) మాస్‌లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలని, సొంత స్థలాలున్నవారికి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి డబ్బులు బెడ్ రూమ్‌లు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని, బీడీ కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా కటాఫ్ తేదీని తొలగించి కొత్త పెన్షన్లను మంజూరు చేయాలని, రైతాంగానికి రెండులక్షల రుణమాఫీలో మాఫీ కాని వారందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని, రైతు భరోసాకు 20 ఎకరాల వరకు గల రైతులను ఎంపిక చేసి, 10 ఎకరాల వరకు రైతు భరోసాను ఇవ్వాలని, ధరణి సమస్యలను పరిష్కరించాలని, వ్యవసాయ కార్మికులకు ఎన్నికల్లో వాగ్దానం చేసిన ప్రకారం 12 వేల రూపాయల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని, జీవన వ్యయానికి అనుగుణంగా పెంచాలని, అసంఘటిత కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ రెగ్యులరైజ్ చేయాలని, స్కాలర్‌షిప్స్‌ను, ఫీజు రియింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం ప్రకటించి, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని, పోడు సాగుదారులందరికీ పట్టాలను, సాగుహక్కులను కల్పించాలని, ఆటో కార్మికులకు ఏడాదికి 12,000 ఇచ్చి, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు పడాల శంకర్, బోయిడి శంకర్, గంగాధర్, ఐఎఫ్‌టీయూ నాయకులు సలీం, పోశెట్టి, గంగాధర్, బాలరాజ్, శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద స్టడీ సెంటర్‌ను
యువత సద్వినియోగం చేసుకోవాలి

- కమ్మర్‌పల్లి ఎస్ఐ అనిల్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎస్సై అనిల్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివేకానంద స్టడీ సెంటర్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలని కమ్మర్‌పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని శిశుమందిర్‌లో పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న యువతీ యువకుల కోసం ఏర్పాటు చేసిన వివేకానంద స్టడీసెంటర్‌ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇంతటి గొప్పకార్యాన్ని నిర్వహిస్తున్న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘాన్ని అభినందిస్తూనే, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి తన వంతుగా ఆర్థికంగా సహకరిస్తానని హామీనిచ్చారు. తపస్ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యల పట్ల నిరంతరంగా ఉద్యమిస్తూనే భావితరాలకు ఉపయోగపడే ఈ కార్యక్రమం చేయడం పట్ల కమ్మర్‌పల్లి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కార్యవర్గాన్ని అభినందించారు. వివేకానంద స్టడీ సెంటర్ నిర్వహణ కోసం భవనాన్ని సమకూర్చిన శిశు మందిర్ యాజమాన్యాన్ని అభినందించారు. అంతకుముందు వివేకానంద స్టడీ సెంటర్‌ను ఎస్ఐ అనిల్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సుంకెట రవి, పిల్లి ఈశ్వరయ్య, తపస్ మండల అధ్యక్షులు కిషన్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమేష్, డివిజన్ కార్యదర్శులు ఆనంద్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- రైతు భరోసాను అమలు చేయాలి
- రైతు ఐక్య కార్యచరణ కమిటీ డిమాండ్


సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఏకకాలంలో రైతులకు షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని, షరతులు లేకుండా రైతు భరోసా సాధన కోసం ప్రతి ఇంటికీ ఇద్దరు భార్యాభర్త హాజరు కావాలని రైతు ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని అర్గుల్ గ్రామ శివారులో మైత్రి కళ్యాణ మండపంలో రైతు ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం, ఆర్మూర్ నియోజకవర్గం, బాల్కొండ నియోజకవర్గంలోని రైతులందరూ రైతు ఐక్య కార్యచరణ కమిటీగా ఏర్పడి సమావేశం నిర్వహించారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ కోసం 24 ఆగస్టు రోజున చలో ఆర్మూర్.. కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఏకకాలంలో రైతులకు షరతులు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ.. షరతులు లేకుండా రైతు భరోసా సాధన కోసం 24న శనివారం ఉదయం 10 గంటలకు జక్రాన్‌పల్లి మండలంలోని జాతీయ రహదారి 44 అర్గుల్ రోడ్డులోని మైత్రి కళ్యాణ మండపంలో సమావేశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఇంటికి ఇద్దరు (భార్యభర్త) చొప్పున హాజరుకావాలని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ విజ్ఞప్తి చేశారు. రైతు కమిటీలన్నీ చొరవ తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఇట్టాడి లింగారెడ్డి, నూతల శ్రీను, వి.ప్రభాకర్, దేవారం, తిరుపతిరెడ్డి, యాదగౌడ్, మంతెన నవీన్, మోతే రమేష్, ముప్కల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పోతంగల్ బంద్

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలో హిందు సంఘాల ఆధ్వర్యంలో, హిందువులను బంగ్లాదేశ్‌లో రక్షణ కల్పించాలని, వారిపై జరిగే అత్యాచారాలకు నిరసనగా మంగళవారం బంద్‌కు పిలుపునిచ్చారు. సాయంత్రం 6 గంటలకు క్యాండిల్ మార్చ్ ఉంటుందని తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్


అదనపు కలెక్టర్‌కు రాఖీ కడుతున్న చిన్నారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌తో పాటు, డీఆర్డీఓ సాయాగౌడ్, అదనపు ఎస్పీ బస్వారెడ్డికి విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించారు. కాగా, ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉన్నతాధికారులకు రాఖీలు కట్టిన మహిళా ఉద్యోగులు..

రక్షాబంధన్ వేడుకను పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని వివిధ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగులు సోమవారం ఉన్నతాధికారులకు రాఖీలు కట్టారు. బ్రహ్మకుమారీలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సైతం కలెక్టరేట్‌కు వచ్చి అధికారులకు రాఖీలు కట్టారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితర అధికారులకు రాఖీ ధారణ గావించి, రక్షా బంధన్ ప్రాశస్త్యాన్ని చాటారు.

చెలరేగిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్ దొంగలు


ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వసం చేసిన దుండగులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలో గత వారం పది రోజులుగా ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలు విపరీతంగా జరుగుతుండడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు మూడు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి రాగి వైర్‌ను దొంగిలించడం మండలంలో తీవ్ర సంచలనం రేకెత్తిస్తోంది.

రెంజల్, దూపల్లి గ్రామ శివారులలో సుమారుగా 9 ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేశారు. దీంతో వ్యవసాయ బోరుబావుల కింద పంటలు వేసుకున్న రైతన్నలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి తీగలను దొంగిలించుకుపోతున్నారు. తెలిసిన వారే ఈ ట్రాన్స్‌ఫార్మర్‌లోని వైర్‌ను దొంగిలిస్తున్నారని స్థానిక రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దొంగతనాలపై ట్రాన్స్‌కో ఏఈ రాజలింగం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ దొంగలపై పోలీస్‌శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిని పట్టుకుని దొంగతనాలను నివారించాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
మంగళవారం | ఆగస్టు 20, 2024 | www.navatelangana.com

అక్కా చెల్లెళ్ల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచా..

- జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మికాంతారావు

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ నియోజకవర్గం అక్కచెల్లెళ్ల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా గెలిచా.. అక్కా, చెల్లెళ్ల ఆశీర్వాదంతోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతారావు అన్నారు. నియోజకవర్గంలోని అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నా చెల్లెళ్ల అనురాగ బంధం, అక్కా తమ్ముళ్ల ఆప్యాయ బంధం రక్షా బంధన్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు..

ప్రతి క్షణాన్ని ఒక మధుర జ్ఞాపకంగా చూపించగలిగేది ఫొటో.. కాల గర్భంలో కలిసిపోయిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటోనేనని నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు, ఫోటోగ్రాఫర్లకు జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు శుభాకాంక్షలు తెలిపారు.

రైతులు ఆధైర్య పడొద్దు



దరఖాస్తులు అందజేస్తున్న రైతులు

నవతెలంగాణ-నిజాంసాగర్

వివిధ కారణాలవల్ల రుణమాఫీ కానీ రైతులు అధైర్య పడొద్దని నిజాంసాగర్ మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అగ్రికల్చర్ కార్యాలయంలో రుణమాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందరికీ రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకున్నదని తప్పులు సరి చేయడానికి త్వరలోనే ఆప్షన్ రాబోతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం నుంచి అవకాశం రాగానే రైతుల పేర్లు సరిచేసి రుణమాఫీ కానీ రైతుల అందరికీ కూడా రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

ఘనంగా రాఖీ వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో రాఖీ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెల్లి అన్నకు, అక్క తమ్ముడికి రాఖీ కట్టి ఎల్లప్పుడూ సోదరుడు అండగా ఉండాలని, తాను అన్నకు జీవితాంతం తోడుగా ఉండాలని ఆకాంక్షించారు. జిల్లాలోని పలు సెంటర్ల వద్ద భారీగా రాఖీ దుకాణాలు, స్వీట్ల దుకాణాలు వెలిశాయి.



మద్నూర్: ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న మంత్రి సీతక్క



కామారెడ్డి: ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారిలు



బోధన్: రాఖీ కడుతున్న సోదరి



రామారెడ్డి: మాజీ జడ్పీటీసీకి రాఖీ కడుతున్న సోదరి





కామారెడ్డి: సోదరుడికి రాఖీ కడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్,



నిజామాబాద్ సిటీ : ఎమ్మెల్యేకు..



బోధన్: డిపో మేనేజర్‌కు రాఖీ కడుతున్న మహిళ అధికారిని



జక్రాన్‌పల్లి : హైదరాబాద్ వెళ్లి అన్నకు రాఖీ కడుతున్న చెల్లెండ్లు



రెంజల్‌లో..



పిట్లంలో..



పొతంగల్: రాఖీ కడుతున్న సోదరి



ఆర్మూర్‌లో...



కంఠేశ్వర్: రాఖీ కడుతున్న సోదరిలు



నాగిరెడ్డిపేట్: మాజీ జడ్పీటీసీకి రాఖీ కడుతున్న సోదరి



ఎడపల్లిలో...



సదాశివనగర్‌లో...



పెద్దకొడప్‌గల్‌లో...

రాఖీ కట్టి.. హెల్మెట్ పెట్టి..



రాఖీ కట్టి హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్న మహిళలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యం లో సోమవారం ఘనంగా రాఖీ పండుగను నిర్వహించారు. జర్నలిస్ట్ కాలనీ రోడ్లపై ద్విచక్ర వాహన దారులు ఎవరైనా హెల్మెట్ ధరించ కుండా వస్తె కాల నీ చిన్నారులు, యువతులు రాఖీ కట్టి హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి అని చెపుతు వాహనదారులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు శివరాజ్ మద్యం సేవించివాహనాలు నడుపవద్దని సూచించారు. కార్యక్రమంలో కొక్కెర భూమన్న, సత్యనారాయణ గౌడ్, గడ్డం శంకర్, కొంతం రాజు, ఎల్‌టి కుమార్, ఎర్ర భూమయ్య, రాజ్ కుమార్, గణేష్, జీవన్, ఎస్సైలు అంజమ్మ, గంగాధర్, ఏఎస్సై లక్ష్మణ్, కానిస్టేబుల్స్, రాఖీ కట్టిన బాలికలు సుంకె తేజశ్రీ, కొక్కెర నిత్యా, వందన, వైష్ణవి, నూత్‌పల్లి అక్షయ, నక్షత్ర, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రక్ష బంధన్ పండగ వేడుకలు



పూజలు చేసిన పలువురు

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలో మార్కండేయ మందిరంలో ఋషి భావన రుషి బాద్రావతి మాత కళ్యాణ మహోత్సవం నూలు పున్నమి (రాఖీ పౌర్ణమి) సందర్భంగా పలు ప్రత్యేక పూజలు చేసి, రక్షాబంధన్ వేడుకలు సోమవారం నిర్వహించారు. మార్కండేయ స్వామి ఆలయంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ దర్శించుకున్నారు. అనంతరం ఆడపడుచులకు అందరికీ రాఖీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐరేన్ నర్సయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేక నాగరాజ్, బొమ్మర గంగాధర్, చింతల శ్రీనివాస్, మెరుగు యాదగిరి, బొమ్మెర శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన
పంచాయతీ కార్యదర్శికి సన్మానం



కార్యదర్శిని సన్మానిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపెట్

మండలంలోని మెల్లకుంట తండా గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఐదు సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీ అయిన రమావత్ సవాయి సింగ్‌ను మాజీ సర్పంచ్ కేస్లీ వసురం శాలువాతో సోమవారం సన్మానించారు. ఇటీవల పంచాయతీ కార్యదర్శి బదిలీలో డోంగ్లి గ్రామానికి బదిలీ అయినట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ డాగూరే జయంతి వేడుకలు



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న పలువురు

నవతెలంగాణ-సదాశివనగర్

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా మండల యూనియన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగూరే 108వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలం కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల మాజీ ఉపసర్పంచ్ వంకాయల రవి, డాక్టర్లు , యూనియన్ ప్రెసిడెంట్ వ్యాసాభట్టు విష్ణువర్ధన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమాశేఖర్, మండల మాజీ అధ్యక్షులు దీకొండ శ్రీధర్, శ్రీకాంత్, రవితేజ, సాయి, సంతోష్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాములవాగులో జలకల



వర్షంతో వాగులో నీరు నిండిన దృశ్యం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని లింగంపల్లి గ్రామ సమీపంలో గల పాములవాగులో జలకల సంతరించుకుంది. సోమవారం మధ్యాహ్నం ఎగువ ప్రాంతాల్లో వర్షం కురవడంతో పాములవాగులో నీరు ప్రవహిస్తోంది. దీంతో పాములవాగు పరిసర ప్రాంతాల్లోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా వరల్డ్ ఫొటోగ్రఫీ డే



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ మండల కేంద్రంలో మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరపున 185వ వరల్డ్ ఫోటోగ్రఫీ డే పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పోచ గౌడ్ మాట్లాడుతూ.. ఒక చిత్రం ఎన్నో తీపి గుర్తులను తరతరాలకు అందిస్తోందని, ఓ సృజనాత్మకతను వెయ్యి పదాలు పలికించలేని భావాన్ని ఒక ఛాయ చిత్రం చెబుతుందని ఆయన అన్నారు. మానవుని జీవితంలో ఫోటోగ్రఫీ ఒక భాగమైపోయిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, కోశాధికారి కృష్ణ, క్యాషియర్ యాదవ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాఖీ వేడుకలకు వర్షం ఆటంకం



నిలిచిపోయిన వాహనాలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా బస్టాండ్, పాత బస్టాండ్, మామిడ పల్లి చౌరస్తా, పెర్కిట్ తదితర ప్రాంతాలలో సోమవారం రాఖీ దుకాణాలు సందడిగా మారాయి. కాగా మధ్యాహ్నం కురిసిన భారీ వర్షంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలో పెరిగిన ట్రాఫిక్‌కు అనుగుణంగా ఇటీవల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సైతం ఏర్పాటయింది. రాఖీ పౌర్ణమి సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద కాసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

ఘనంగా జంధ్యాల పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఘనంగా జంధ్యాల పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. ఈ పండుగను పురస్కరించుకుని మండలంలోని పద్మాజివాడి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ ఆలయంలో పద్మశాలి కులస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జంధ్యాలను ప్రతి ఒక్కరూ ధరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు మడిపెద్ది సంగయ్య, పాధ్యక్షుడు సామల సంజీవ్, బత్తిని తిరుపతి, జిరాక్స్ శ్రీకాంత్, డికొండ రామాంజనేయులు, బత్తిని రాజారామ్, మద్దె రమేష్, తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న పలువురు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | ఆగస్టు 20, 2024 | www.navatelangana.com

ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్స్ అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై నరేష్ సోమవారం మెడల్స్ అందజేశారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల, రాఖీ పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. మొదటి బహుమతి 10వ తరగతిలో 10/10 సాధించిన దొంతుల సాగరిక, ద్వితీయ బహుమతి 9.7 సాధించిన మ్యాకల వైష్ణవి కి అందజేశారు. కార్యక్రమంలో కోమటి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న పలువురు

పాడి పశువులు, పౌల్ట్రీ యూనిట్స్‌పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-రెంజల్

మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా పాడి పశువులు, పౌల్ట్రీ యూనిట్స్‌పై లబ్ధిదారులకు అవగాహన కల్పించినట్టు ఏపీఎం చిన్నయ్య పేర్కొన్నారు. సోమవారం ఐకెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఆర్ఎం రామ్‌దాస్, ఏడి రోహిత్‌రెడ్డి, బోధన్ హాస్పిటల్ డాక్టర్ విశాల్, రెంజల్ వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ విట్టల్, యూనిట్స్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పలువురు

హెల్మెట్‌పై అవగాహన

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలో పోలీస్ శాఖ తరపున ఎస్.ఐ. సందీప్ వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం సురక్షితమని తెలిపారు.

ఏఈఓల బదిలీ..
వారి స్థానంలో నూతన ఏఈవోలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని కన్నాపూర్, పోసానిపేట క్లస్టర్‌లో ఏఈఓలుగా పనిచేసిన వి.ప్రతిమ, సిహెచ్.ప్రణీత సాధారణ బదిలీలలో ఇతర ప్రదేశాలకు బదిలీపై వెళ్లగా, వారి స్థానంలో పోసానిపేట క్లస్టర్‌కు పి.నిఖిత, కన్నాపూర్‌కు ఎం.భవిత ఉద్యోగ బాధ్యతలు స్వీకరించినట్లు మండల వ్యవసాయాధికారి ప్రజాపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఢిల్లీ వాలా స్వీట్ హోమ్‌పై కేసు నమోదు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని గాంధీచౌక్‌లో ఢిల్లీవాలా స్వీట్ హోంపై కేసు నమోదు చేసినట్లు ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్ బాబు సోమవారం తెలిపారు. ఢిల్లీ వాలా స్వీట్ హోమ్‌పై పోలీసులు వేధింపులకు గురి చేస్తున్నారని, ఈ కారణంగా దుకాణాన్ని మూసి వేసినట్లు ఆదివారం రాత్రి స్వీట్ హోమ్ నిర్వాహకులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఇందులో పోలీసుల తప్పేమీ లేదని, స్వీట్ హోమ్ ఎదుట రోడ్డుపై వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు సిబ్బంది అక్కడికి వెళ్లారని పోలీసులు వివరణ ఇచ్చుకున్నారు. కాగా నిజామాబాద్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్వీట్ హోమ్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు.

పోలీసుల సేవలు అభినందనీయం



ఎస్సైని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-బాల్కొండ

లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవతా దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ సభ్యులు బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బి.నరేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అందే వెంకటగిరి మాట్లాడుతూ.. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణగా ఉంటూ వారి ప్రాణాలను రక్షించి సరైన సమయంలో సరైన రీతిలో స్పందించే గౌరవప్రదమైన ఉద్యోగులుగా ఇతరులకు స్ఫూర్తిగా మానవతా దృక్పథంతో సేవలందిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్లబ్ సభ్యులు పోలీసులకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో సెక్రటరీ ద్యావతి పోశెట్టి, ట్రెజరర్ కటికే శ్రీను, డిస్ట్రిక్ట్ చైర్మన్ సిహెచ్ కిషన్, భూస రత్నాకర్, కళ్యాణ్ రాజేందర్, బొట్ల మధుసూదన్ రాజు, భూస శ్రీను, తౌట్ గంగాధర్, బొట్ల రవీణ్ ప్రసాద్, కోటగిరి లింబాద్రి, పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరైతుకు రుణమాఫీ వర్తింపజేయాలి

- మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-రామారెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని మాజీ ఎంపీపీ దశరథ్‌రెడ్డి సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పోసానిపెట్‌లో ఆయన మాట్లాడుతూ.. వడ్లూరు ఎల్లారెడ్డి సొసైటీ పరిధిలో అర్హులైన 1360 మంది రైతులకు రుణమాఫీ కావలసి ఉండగా, కేవలం 540 మంది రైతులకు రుణమాఫీ వర్తించింది అని అన్నారు. రైతుల పక్షాన నిలబడవలసిన జిల్లాస్థాయి, మండల స్థాయి నాయకులు ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నారని, ప్రజలు, రైతులు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తిరుపతి, రవి, సుతారి నరేష్, తెడ్డు దినేష్, బండి రాములు, తదితరులు పాల్గొన్నారు.

భక్త మార్కండేయ మందిరంలో జంజారాల రక్షాబంధన్

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో గల శ్రీ భక్త మార్కండేయ మందిర ఆవరణలో సోమవారం రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పద్మశాలి కుల బంధువులు పంతులు మహేష్ కులకర్ణి ఓం మహారాజ్ అధ్వరంలో జంజారాల రక్షాబంధన్ కార్యక్రమం పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. సూర్య నమస్కారం చేస్తూ గాయత్రి మంత్రం అంటూ జంజారాలు శరీరంపై వేసుకున్నారు. అనంతరం పంతులు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షులు రచ్చ వెంటేష్, ఉపాధ్యక్షులు ఉత్తర్ సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రచ్చ కుశాల్, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రమణ, కోశాధికారి ఊత్తూరు శ్రీనివాస్, మేత్రిలు ఊష్కల్, సురేష్, రచ్చ నాగేష్, కుల బంధువులు మనోహర్, శ్రీనివాస్, దత్తురాం, రచ్చ కృష్ణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చేపల పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ నియోజకవర్గంలోని జుక్కల్, పెద్దకొడప్‌గల్, మద్నూర్, బిచ్కుంద, పిట్లం ఈ ఐదు మండలాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం పీఎం అజయ్ పథకం ద్వారా చేపల పెంపకం కొరకు దళితుల ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈనెల 20న జుక్కల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అదేవిధంగా ఈనెల 20న పెద్దకొడప్‌గల్ మండల పరిషత్ కార్యాలయంలో, ఈనెల 21న మద్నూర్, బిచ్కుంద మండల కేంద్రాల్లోని మండల పరిషత్ కార్యాలయాల్లో, ఈనెల 22న పిట్లం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

న్యాయవాదుల దాడులపై
సమగ్ర న్యాయవిచారణ జరిపించాలి

- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

న్యాయవాదుల దాడులపై సమగ్ర న్యాయవిచారణ జరిపించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ అన్నారు. సోమవారం బార్ అసోసియేషన్ అధ్యక్షతన జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హల్‌లో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులు కొందరు పోలీసుల దుశ్చర్యల మూలంగా పోలీసు వ్యవస్థ అపఖ్యాతి పాలవుతోందని తెలినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ సభ్యుడు సంతోష్ అకారణంగా తెల్లవారుజామున ఇంటినుంచి తీసుకువెళ్లిన తీరు సభ్యసమాజానికి తలవంపులు తెచ్చిందని అన్నారు. చట్ట ప్రకారం విధులు నిర్వహించాల్సిన పోలీసులు చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడడం క్షమించరానిదని అన్నారు. బోరుబండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జమాల్‌ను ఉద్యోగం నుంచి తక్షణం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం త్వరితగతిన రూపొందించి అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసుల దాడులపై స్పందించి సంబంధిత పోలీసు అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులు నిరసన ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం.రాజేందర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు, కోశాధికారి దీపక్, లైబ్రరీ కార్యదర్శి పిల్లి.శ్రీకాంత్, న్యాయవాదులు మానిక్ రాజు, రవీందర్, భిక్షపతి, బిట్ల రవి, ఆశ నారాయణ, విశ్వక్ సేన్ రాజ్, భానుచందర్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజు ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తాను కలిసి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా సమగ్ర శిక్ష మహిళ ఉద్యోగులు ఎమ్మెల్యేకు రాఖీ కట్టి సమగ్ర శిక్ష ఉద్యోగులకు రక్షణగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా సమగ్ర శిక్షలో ఒప్పంద పాతిపదికన విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగ భద్రతలకు నోచుకోలేదని తెలియజేశారు. తమకు కనీస వేతన స్కేలు కూడా అమలు చేయడం లేదని ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా సౌకర్యాలు లేవని ఎమ్మెల్యేతో మొర పెట్టుకున్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే రానున్న రోజుల్లో సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అలాగే అసెంబ్లీలో ప్రస్తావిస్తానని తెలిపారు. పెద్ద ఎత్తున సమగ్ర శిక్ష మహిళ ఉద్యోగులు రాఖీ కట్టడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సీఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షులు అంబదాసరావు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మహిళా కార్యదర్శి స్వప్న, కేజీబీవీ యుఆర్ఎస్ ప్రత్యేక అధికారినులు సుప్రజ, రాజమణి, బోధన బోధనేతర సిబ్బంది ప్రశాంతి, అన్నపూర్ణ, సుజాత, ఐఈఆర్పిలు శేఖర్, సుభారాణి, భారతి, సిఆర్పిలు గంగాధర్, సుష్మా, కంప్యూటర్ ఆపరేటర్ పవిత్రన్, మెసెంజర్ అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

- ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ
- రైల్వే స్టేషన్ వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన

నవతెలంగాణ-కంఠేశ్వర్

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ అన్నారు. సోమవారం నిజామాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించకపోవడంతో అనేకమంది ద్విచక్రవాహనదారులు ప్రమాదాలు జరిగినప్పుడు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలకు హెల్మెట్ లేకపోవడమే ఇందుకు కారణమని ఆయన తెలిపారు. హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా ఈ నిబంధనలు పాటించాలని అన్నారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై సంజీవ్, సిబ్బంది, వాహనాదారులు, తదితరులు పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకులు సాయగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో డిమాండ్‌లతో ముద్రించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాద్‌లో ఆగస్టు 22న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి నూతన రేషన్ కార్డులు ఇస్తామని, చేయూత పెన్షన్ రూ.4000 పెంచుతామని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇంటి స్థలం ఉన్నవారికి రూ.5లక్షల ఇస్తామని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మీరు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు వివరించారు. లేని పక్షంలో ప్రజలే న్యాయ నిర్ణేతలై మీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో మురళి, పార్టీ మండల కార్యదర్శి గంగామల్లు, పద్మ, అమృత, రాజవ్వ, చంద్రయ్య, రాజు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ పూజ జంధ్యా మాలధారణ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మార్కండేయ పూజ నిర్వహించి జంధ్యామాల ధారణ కార్యక్రమం నిర్వహించినట్లు మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ సోమవారం తెలిపారు. కార్యక్రమంలో గ్రామంలోని పద్మశాలి సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణరంగ కార్మికులకు రక్త పరీక్షలు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బిందర్ భవన సముదాయంలో భవన నిర్మాణరంగ కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం 20 మంది భవన నిర్మాణ రంగా కార్మికులతోపాటు ఇతర నిర్మాణ రంగ కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించినట్లు స్థానిక కార్మికులు తెలిపారు. కార్మికులకు ఎటువంటి సమస్యలున్న ఈ పరీక్షలు చేయించుకోవడం ద్వారా కార్మిక సంక్షేమ మండలి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళుతుందని ఏదైనా ఆరోగ్య సమస్యలున్న కార్మికులకు ఆ సమస్య ఎందువలన వచ్చిందో గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడానికి సులభం అవుతుందని పేర్కొన్నారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రతి భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులు ఉపయోగించుకోవాలని కోరారు. త్వరలో ఎల్లారెడ్డిలో పెద్ద ఎత్తున ఆరోగ్య పరీక్షల క్యాంపు నిర్వహిస్తామని ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అబ్దుల్ రజాక్, ధ్యానబోయిన శ్యామ్, రామ్మోహన్ రావు, ఖలీల్ మేస్త్రి, గోపాల్ రెడ్డి, ఖలేద్, నారాయణ మేస్త్రి శివాజీ తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న పలువురు

అర్హులైన రైతులకు
రుణమాఫీ వర్తింపజేయాలి

- వ్యవసాయాధికారికి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి హరికృష్ణకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రుణమాఫీ పథకంలో భాగంగా మొదటి విడత లక్షలోపు, రెండో విడత 1,50,000 లోపు, మూడో విడత 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిందని, దాంట్లో భాగంగా ఆలూర్ మండల కేంద్రంలో కెనరా బ్యాంక్‌లో సాంకేతిక లోపం వలన సుమారు 548 మంది రైతులు రుణమాఫీకి అర్హత సాధించలేదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ కోసం 31వేల కోట్లు కేటాయించిందని, అందులో నుండి ఇప్పటివరకు సుమారు 17వేల కోట్లకు పైచిలుకు రుణమాఫీ చేసిందని వివరించారు. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆలూర్ మండల కేంద్రంలో లబ్ధి జరగని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. కావున ప్రతి ఒక్క రైతు కుటుంబానికి రుణమాఫీ జరిగే విధంగా వారిని స్పెషల్ ఆఫీసర్లు వచ్చి గ్రామసభల ద్వారా ఇంటింటికీ వచ్చి ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ముక్కెర విజయ్, జిల్లా నాయకులు మూలకిడి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కళ్లెం మల్లారెడ్డి, యూత్ నాయకులు, తిర్మన్‌పల్లి నవనీత్, మండల ఉపాధ్యక్షులు పెండ ఉదయ్, పెండ భాస్కర్, మోతే శ్రీనివాస్‌రెడ్డి, వెల్మ గంగారెడ్డి, దండు బీరయ్య, కొత్తూరు వంశీ, ఉంగరాల రాజేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సురేందర్ నీకు
కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు లేదు

- జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

మాజీ ఎమ్మెల్యే సురేందర్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు లేదని మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'కాంగ్రెస్ పార్టీ దయవల్లే నీవు ఎమ్మెల్యే అయ్యావని మర్చిపోకు. కెసిఆర్ ఇచ్చిన హామీలు దళిత ముఖ్యమంత్రి, దళితులకు 3 ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, రుణమాఫీ ఎక్కడ పోయాయి. అంటూ ప్రశ్నించారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించి, ఉపాధ్యాయ నియామకం ఎందుకు చేపట్టలేదని తెలిపారు. నియంతృత్వం, దొరల పాలనకు ప్రజలు చరమగీతం పాడిన మీకు ఆత్మ పరిశీలన చేసుకోకుండా, ఆరోపణలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని పేర్కొన్నారు. నీవు ఎమ్మెల్యే ఉన్నప్పుడు ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించారో, ఎంతమందికి రుణమాఫీ చేయించావో చెప్పాలని పేర్కొన్నారు. అర్హులై ఉండి రుణమాఫీ కాని వారికి త్వరలో క్షేత్రస్థాయిలో ఎంక్వయిరీ చేసి రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా రైతుల మీద రాజకీయం చేసి లబ్ధి పొందాలని చూస్తే, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు మిమ్మల్ని బొంద పెడతాయని పేర్కొన్నారు.

సూపర్ మార్కెట్‌లో చోరీ

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి చౌరస్తాలో గల అన్నపూర్ణ సూపర్ మార్కెట్‌లో భారీ చోరీ జరిగింది. సుమారు 15 లక్షల రూపాయల నగదు ఎత్తుకెళ్లారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సూపర్‌మార్కెట్‌పైన రేకులు తొలగించి పివోపి కట్ చేసి దొంగతనానికి పాల్పడ్డారు. సుమారు కౌంటర్‌లో ఉన్న 15 లక్షలు అపహరించినట్లు యాజమని సుధీర్ వెల్లడించారు. వరుసగా బ్యాంక్ సెలవులు ఉండడంతో షాప్‌లో డబ్బులు పెట్టినట్లు యాజమని తెలిపారు. దాంతో దొంగలు ఉన్న డబ్బులు ఎత్తుకెళ్లినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ సిఐ వీరయ్య సూపర్ మార్కెట్‌ను పరిశీలించి వివరాలు సేకరించారు.

బదిలీపై వచ్చిన ముగ్గురు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలో నూతనంగా ముగ్గురు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు బదిలీపై వచ్చినట్లుగా సదాశివనగర్ మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి తెలిపారు. సాధారణ బదిలీలో భాగంగా అడ్లూర్ ఎల్లారెడ్డి క్లస్టర్లో పనిచేస్తున్న శ్రీనివాసరెడ్డి స్థానంలో కళ్యాణి, ఉత్తనూర్ క్లస్టర్లో శిరీష స్థానంలో ప్రణీత, లింగంపల్లి క్లస్టర్లో హారిక స్థానంలో గాయత్రి బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు.

ఘనంగా రాఖీ వేడుకలు

నవతెలంగాణ-ముప్కాల్

రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని సోమవారం ముప్కాల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముప్కాల్ పద్మశాలి కులస్తులు ఘనంగా రాఖీ వేడుకలు నిర్వహించారు. పద్మశాలి సంఘ భవనం నుంచి హనుమాన్ మందిరం వరకు శోభాయాత్ర చేపట్టారు. భజాభజంత్రీలతో ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. నైవేద్యం సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గం పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు నర్సయ్య, జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి గురుడు దయానంద్, మూడు పంథాల సంఘం అధ్యక్షులు చిల్కా గోపాల్, బ్రహ్మదండి చిన్నయ్య, చిల్కా సుదర్శన్, పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.



శోభాయాత్ర నిర్వహిస్తున్న పద్మశాలీలు